## 13న పటాన్‌చెరువులో బోనాల పండుగ

**పటాన్‌చెరువు, జులై 4, ప్రభాతవార్త:** ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాలను పటాన్‌చెరువు పట్టణంలో ఈనెల 13వ తేదీ గురువారం నిర్వహించేందుకు పుర ప్రముఖుల నిర్ణయించినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై మంగళవారం ఉదయం పటాన్‌చెరువులోని శ్రీకోదండసీతారామస్వామి దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన పట్టణ పుర ప్రముఖుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. గత రెండు సంవత్సరాలుగా ఆదివారం, సోమవారం నిర్వహిస్తున్న పండుగను పట్టణ ప్రజల విజ్ఞప్తి మేరకు ఒకే రోజున నిర్వహించాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. 13వ తేదీన నిర్వహించనున్న బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం తరపున అన్ని దేవాలయాల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరువు ఏఎంసీ ఛైర్మన్ విజయ్‌కుమార్, మాజీ జడ్పీటిసి జైపాల్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన్‌దేవ్, గూడెం మధుసూదన్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినవారిని వదిలిపెట్టరు : దేవి రవీందర్

**గజ్వేల్, జులై 4 (ప్రభాతవార్త):** చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినవారిని ప్రభుత్వం వదిలిపెట్టే ప్రసక్తిలేదని రాష్ట్ర ఎంపిటిసిల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం మాట్లాడుతూ సోమవారం శివాజీ విగ్రహం వద్ద జరిగిన సంఘటన దురదృష్టకరమని, ప్రజలు ఆరాధించే ఏ విగ్రహమైనా దేవునితో సమానం అన్నారు. కొంతమంది ముఖ్యమంత్రి నియోజకవర్గంలో హిందువులపై దాడి జరుగుతుంది అంటూ తప్పుడు ప్రచారం చేయడం కాదు, ఎవడో పనికిమాలినవాడు ఏదో చేశాడని చెప్పి ప్రభుత్వంపై కొన్ని పార్టీలు, కొంత మంది వ్యక్తులు బురదజల్లే ప్రయత్నం చేయడం సరైందికాదన్నారు. తెలంగాణలో అన్ని మతాలను గౌరవించి పాలన సాగిస్తున్న ఏకైక సిఎం కెసిఆర్ అన్నారు. మంత్రి హరీష్‌రావు ఈ సంఘటనపై స్పందించి శివాజీ విగ్రహం వద్ద జరిగిన సంఘటనపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సిపి శ్వేతకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలంతా సమన్వయం పాటించి కలిసికట్టుగా ఉండాలని, ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడ్డ బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. నియోజకవర్గ ప్రజలు అందరం సమన్వయంతో ఉండి శాంతిభద్రతలకు సహకరిద్దామన్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న ఎబివిపి నాయకులు

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలంటూ

## ఎబివిపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

**సిద్దిపేట రూరల్, జులై 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బోధన, బోధనేతర ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని.. ప్రపంచ వ్యాప్త విద్యార్థులను ఆకర్షించేలా నాణ్యత కలిగిన విద్యా సంస్థలుగా మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలను, విశ్వవిద్యాలయాలను తీర్చిదిద్దాలని ఎబివిపి జిల్లా కన్వీనర్ వివేక్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూసి వేసిన 8,624 ప్రభుత్వ పాఠశాలలను తిరిగి ప్రారంభించి విద్యను పటిష్టం చేయాలన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం చేసి ఫీజుల దోపిడిని అరికట్టాలన్నారు. విద్య వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలను నిషేధించాలన్నారు. ప్రభుత్వ యూనివర్శిటీలలో 75 శాతం ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌ను రూ.3, 500లకు పెంచి ప్రతి నెల విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమచేయాలన్నారు. రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యం,మాదకద్రవ్యాలు, మహిళలపై దాడులు అరికట్టాలన్నారు. రైతు రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. కార్యక్రమంలో ఎబివిపి నాయకులు సావుల ఆదిత్య, పవన్, సంతోష్, సంజయ్, పర్శరామ్, చరణ్, ప్రణయ,సంతోష్, రాకేష్, అంజి, విద్యార్థులు పాల్గొన్నారు.

**మెదక్ కలెక్టరేట్ ఎదుట...**



కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, జులై 4 (ప్రభాతవార్త):** ఏబీవీపీ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్రశాఖ పిలుపుమేరకు కలెక్టరేట్ ఎదుట ధర్నాలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టరేట్ ముందు 1500 మందితో మంగళవారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి స్వార్థ రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. స్కాలర్‌షిప్ ఆధారంగా పేద విద్యార్థులు చదువుకుంటున్న ఈ రాష్ట్రంలో 5,300 కోట్ల ఉపకార వేతనాలు పెండింగ్‌లో పెట్టి విద్యార్థులకు ఉన్నత చదువులకు దూరం చేస్తున్నారన్నారు. అలాగే మెదక్ జిల్లాను ఉమ్మడి జిల్లా మంత్రి అయిన మంత్రి హరీష్‌రావు తీరని అన్యాయం చేస్తున్నారని, మెదక్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఇక్కడి నుండి తరలిస్తూ విద్యార్థులకు, మెదక్ ప్రజానికానికి అన్యాయం చేస్తున్నారన్నారు. అలాగే ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు వసతులు లేక చుట్టుముట్టూ డ్రైనేజీలో కళాశాలలను నిర్మించడంవల్ల విద్యార్థులకు దుర్వాసన, అలాగే ప్రహరీ గోడ లేకపోవడం వల్ల ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అయినా అధికారులు స్పందించడం లేదని ఏబీవీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం మీద మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1 లక్ష 90 వేల ఉద్యోగాలకు ప్రకటనలు విడుదల చేయాలన్నారు. లేనియెడల ఏబీవీపీ మార్పు కోసం మహా ఉద్యమం పేరుతో ఏ విద్యార్థులు అయితే అధికారి ఇచ్చారో అదే విద్యార్థులు ఏబీవీపీ వేదికగా గద్దె దించుతారని హెచ్చరించారు. ఈ క్యాక్రమంలో మెదక్ విభాగ్ కన్వీనర్ శ్రీనివాస్, మెదక్ జిల్లా కన్వీనర్ శశికాంత్, నగర కార్యదర్శి ఉదయ్, మెదక్ జిల్లా నాయకులు ప్రశాంత్, శివదుర్గాప్రసాద్, సంపత్, అక్షయ్, నరేష్, గణేష్ పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలు సంయమనం పాటించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

**గజ్వేల్, జులై 4 (ప్రభాతవార్త):** అన్ని వర్గాల ప్రజలు సంయమనం పాటించి-ాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో జరిగిన సంఘటనపై ఆ ప్రాంతంలో ఉన్న అన్ని వర్గాల వారు విజ్ఞతతో ఆలోచించి ఎలాంటి పుకార్లు, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని, ఏదైనా ఆందోళన కలిగినా, ఫిర్యాదు చేయాలన్నా స్థానిక పోలీసులను సంప్రదించాలని, ఎవరి చేతిలోకి చట్టాలను తీసుకోవద్దని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలుస్తున్న సిద్దిపేట

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ**

**చిన్నకోడూరు, జులై 4, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు సహకారంతో జిల్లా అన్నింటిలోనూ ఆదర్శంగా నిలుస్తుందని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. మంగళవారం ఆమె చిన్నకోడూరులో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో త్రిబుల్ ఐటీలో జిల్లాకు మొదటి స్థానం దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సిద్దిపేట జిల్లా విద్యా క్షే త్రంగా మారుతుందన్నారు. 322 త్రిబుల్ ఐటీ సీట్లు జిల్లాకు రావడం గర్వాకారణమన్నారు. జిల్లాలో అత్యధిక సీట్లు చిన్నకోడూరు మండలానికి వచ్చినట్లు తెలిపారు. త్రిబుల్ ఐటీ సీటు రావడం విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలో అన్ని విద్యా కోర్సులు మంత్రి సహకారంతో వస్తున్నాయన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. త్రిబుల్ ఐటీ సీట్లు వచ్చిన విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.

## త్రో బాల్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్

**హుస్నాబాద్, జులై 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన చెప్యాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని దోమలగూడ జిసిపిఈ ఆడిటోరియంలో జరిగిన అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో చైర్మన్ ప్రేమ్‌సాగర్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి శ్రీనివాస్‌ను సహాయ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, తన నియామకానికి సహకరించిన అసోసియేషన్ చైర్మన్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డులకు పోటీపడేందుకు

# జిల్లాలోని ప్రతి గ్రామాన్ని సిద్ధం చేయాలి

**సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023 అవార్డులకు పోటీపడేందుకు జిల్లాలోని ప్రతి గ్రామాన్ని సిద్దం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లాలోని డిఆర్డీఎ, డిపివో, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎపివోలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ప్రతి మండలాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2023 ఢిల్లీ బృందం ప్రతి గ్రామానికి ప్రత్యక్ష పరిశీలనకై వస్తారని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జగరకుండా గ్రామాల్లో నిర్వహించాల్సిన విధులను నిబద్దతతో నిర్వహించాలన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు, తడి, పొడి చెత్త సేకరణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీటి వసతి, పబ్లిక్ టాయిలెట్స్ ఏ అంశాన్ని వదలకుండా బృందం పరిశీలిస్తుందన్నారు.



మాట్లాడుతున్న ముజామిల్‌ఖాన్

ప్రతి అధికారి గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి కార్యదర్శి, సర్పంచ్, వార్డు సభ్యులకు, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2023 పలు అంశాలు క్షేత్రస్థాయిలో ఎదుర్కోవాల్సిన చర్యలు తెలపాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. డిఆర్డీఏ పిడి చంద్రమోహన్‌రెడ్డి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023 ప్రత్యేక్ష పరిశీలన పలు అంశాలు వాటికి కేటాయించిన మార్కుల వివరాలను తెలియజేశారు. సమావేశంలో డిపిఓ దేవకిదేవి, జడ్పీ సీఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గ వైషమ్యాలను రెచ్చగొట్టినవారిపై కేసు నమోదు

**సిద్దిపేట సిపి శ్వేత**

**గజ్వేల్, జులై 4 (ప్రభాతవార్త):** పట్టణంలోని పిడిచెడ్ రోడ్డులో శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదుచేయడం జరిగిందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోమవారం రాత్రి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్‌కు చెందిన మహ్మద్ ఇమ్రాన్(24) పిడిచెడ్ రోడ్డులో గల ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేయడంతో అతన్ని స్థానికులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. అతనిపై హైందవ సంఘాల నాయకులతోపాటు వివిధ పార్టీలకు చెందిన వారు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదు చేసినవారిలో సందీప్‌పై సంగాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ అఖిల్, మహ్మద్ జహీర్‌లు బీరు సీసాతో దాడిచేయగా తలకు గాయాలయ్యాయి. దాడికి పాల్పడిన ఇరువురిపై కసు నమోదు చేసినట్లు చెప్పారు. శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేసిన వ్యక్తిపై 316/2023, 341,324, 294బి,295ఏ, రెడ్‌విత్ 143ఏ సెక్షన్ల పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే సందీప్‌పై దాడిచేసిన మహ్మద్‌అఖిల్, మహ్మద్ జహీర్ లపై 198, 143, హత్యాయత్నం కింద 307, రెడ్‌విత్ 149 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి మంగళవారం ఉదయం కరీంనగర్ మెజిస్ట్రేట్‌ముందు హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందన్నారు. అనంతరం సిపి శ్వేత మాట్లాడుతూ ప్రజాశాంతికి భంగం కలిగించేవారిపై,కులాల గురించి మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినా, ప్రవర్తించినా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్గ వైశమ్యాలను రెచ్చగొట్టే విధంగా చేసిన వ్యక్తులపై కేసులు నమోదుచేసి వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గజ్వేల్ పట్టణం లో ఇలాంటి సంఘటనలు ఎన్నడూ జరగలేదని, ఇకపై ఇలాంటి సంఘటనలు జరిగితే సహించబోమన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీయడం సరైందికాదు : చీకోటి ప్రవీణ్

**గజ్వేల్, జులై 4 (ప్రభాతవార్త):** హిందువుల మనోభావాలు దెబ్బతీయడం మంచిపద్దతి కాదని హైందవ నాయకుడు చీకోటి ప్రవీణ్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతను తెలుసుకొని హైందవ నాయకుడు చీకోటి ప్రవీణ్ పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పిడిచెడ్ రోడ్డులో ఉన్న శివాజీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించడం సరైందికాదని హెచ్చరించారు. ముస్లీం వ్యక్తి ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మూత్ర విసర్జన చేయడంతో పాటు మరో కొంతమంది హిందువులపై దాడి చేయడం సహించరానిదన్నారు. వారిని వెంటనే పోలీసులు అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజలు శాంతియుతంగా ఉండాలని, ఇలాంటి చర్యలకు ఎవరూ పాల్పడవద్దని ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధికి కేంద్రాలుగా గ్రామాలు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరువు, జులై 4, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తోందని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరువు మండలం ఘనపూర్ గ్రామంలో కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న గ్రామపంచాయతీ భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, 17 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం ప్రారంభోత్సవాల కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయంలో తీవ్ర నిర్లక్ష్యానికి, అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు సీఎం కేసీఆర్ దూర దృష్టితో ప్రతి గ్రామం అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ, కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించడంతో పాటు ప్రతి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య, పచ్చదనం పెంపొందించడానికి రెవెన్యూ ప్లాంటేషన్, నర్సరీలతో పాటు ట్రాక్టర్లు సైతం అందించడం జరిగిందని తెలిపారు. జనాభా ఆధారంగా ప్రతినెల అనేక నిధులు మంజూరు చేయడంతో పాటు పూర్తి పారదర్శకతతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు అభివృద్ధిలో భాగస్వామ్యం అయినప్పుడే అభివృద్ధికి సార్థకత చేకూరుతుందన్నారు. ఇంట్లో సంక్షేమం ఇంటి ముంగిట అభివృద్ధి నినాదంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటిసి సుప్రజా వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కావ్య కాశిరెడ్డి, ఎంపిటిసి నీనా చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శరత్

## హరితహారంలో వందశాతం లక్ష్యాన్ని పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

**సంగారెడ్డి బ్యూరో జులై 4,ప్రభాతవారత్త:** హరితహారంలో వందశాతం లక్ష్యాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ వివిధ అంశాలపై జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపిడిఓలు,ఎ ంపిఓలు మున్సిపల్ కమీషనర్‌లు,వ్యవసాయశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు చేశారు. రోడ్లకు ఇరువైపులా,కాల్వ గట్లపైన ఆటవీ ప్రాంతాలు ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటేలా ఈజీఎస్‌లో వందశాతం గుంతలు తవ్వించాలని సూచించారు. సంపద వనాలు(దశాబ్ది వనాలు) ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలన్నారు. ఈసమావేశంలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి,జడ్పీ సిఇఓ ఎల్లయ్య, ఆయాశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మారెడ్డికి కౌంట్‌డౌన్ మొదలు : శశిధర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, జులై 4, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి.శశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్ పట్టణానికి, నియోజకవర్గానికి చేసిందేమి లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ఓటమికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్ చేస్తానని హామీనిచ్చారని నేటి వరకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేసింది తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసి ఛైర్మన్ గంటరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని విక్రమ్, జిల్లా వికలాంగుల కాంగ్రెస్ ఛైర్మన్ విజయ్‌కుమార్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఏర్పుల బాబు, సర్ధన ఉపసర్పంచ్ రాంచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పి.శశిధర్‌రెడ్డి

# ఫీజుల దోపిడీపై విద్యాశాఖ అధికారుల చర్యలేవి ?

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల దోపిడి జరుగుతుంటే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద మంగళవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీని నిరసిస్తూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజుల దోపిడీ చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకుని ఆయా విద్యాసంస్థల గుర్తింపు రద్దుచేయాలన్నారు. ప్రభుత్వ జీవోలకు విరుద్ధంగా ప్రైవేటు కార్పోరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయాల ఫీజులు వసూలు చేస్తుంటే డిఈవో, ఎంఇవోలు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కొన్ని విద్యా సంస్థలు యూనిఫాం, షూ,టై,బుక్స్, స్పోర్ట్ డ్రస్సు తదితర మెటీరియల్ తమ పాఠశాల్లోనే తీసుకోవాలని లేదంటే అడ్మిషన్లు రద్దు చేస్తామని ఒత్తిడి తేస్తున్నారని తెలిపారు. పుస్తకాల పేరు మీద వేలల్లో దండుకుంటున్నారని ఆరోపించారు. కొని ్న విద్యా సంస్థలు అనుమతులు లేకున్నా పాఠశాలలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా హక్కును చట్టాన్ని అమలు చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోట్లయితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయ కులు కోనేటి ప్రవీణ్, రామగల నరేష్, జెనీత్, రాజేష్, భరత్, శివ,శశి, శ్రావణ్,రాజు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు





అర్చన సాయికుమార్ అల్తాఫ్

## త్రిబుల్ ఐటికి ముగ్గురు మిర్జాపూర్ విద్యార్థులు

**న్యాల్‌కల్, జులై 4,ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు త్రిబుల్‌ఐటికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కందర్ప, ఉపాధ్యాయులు ధన్నారం క్రిష్ణకుమార్ తెలిపారు. పదవ తరగతిలో 10 జిపిఏ సాధించిన విద్యార్థులు ఎన్.అర్చన, కె.సాయికుమార్, ఎండి.అల్తాఫ్‌లు త్రిబుల్‌ఐకి ఎంపికైనట్లు పేర్కొన్నారు. త్రిబుల్‌ఐటికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

### త్రిబుల్ ఐటికి 11 మంది మనూర్ విద్యార్థులు

**మనూర్, జులై 4, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తిచేసుకున్న 11 మంది విద్యార్థులు కోడూరి నరసింహారెడ్డి, జాదవ్‌మోహన్, మఠం శివకుమార్, నింగాపురం, అంకుషారెడ్డి, పట్లోళ్ల స్వాతిరెడ్డి, తెనుగు శిరీష, బోల్లేపల్లి మురళి, కార్తీక్‌రెడ్డి, మహమ్మద్ వాసీమ్, బేగరి వంసత, కదల సంధ్య, మేత్రి శివకుమార్, బూతపల్లి అశ్వినిలు 2023-24 విద్యాసంవత్సరానికి గాను త్రిబుల్‌ఐటిలో అడ్మిషన్ పొందినట్లు ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్ తెలిపారు. త్రిబుల్ ఐటిలో అడ్మిషన్‌లు పొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది యాదగిరి, చంద్రకాంత్, లక్ష్మణ్, మల్లికార్జున్, ధన్‌సింగ్, సత్తయ్య, రాజు, సంగ్రామ్, విజయకుమార్, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, కిష్టయ్య, శివలింగం, భీంరావు, సాంకి బాయి, శివశేఖర్, విజయలక్ష్మి అభినందించారు.

**శెల్గిర విద్యార్థిని...**

మండలంలోని శెల్గిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకున్న విద్యార్థిని బి మౌనిక త్రిబుల్ ఐటిలో అడ్మిషన్ పొందినట్లు ప్రధానోపాధ్యాయులు అనిత పేర్కొన్నారు. త్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

**కాగజ్ మద్దూర్ విద్యార్థి రమ్యశ్రీ**

**నర్సాపూర్, జులై 4.ప్రభాతవార్త:** మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ రమ్యశ్రీ కాగజ్ మద్దూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో2022,,,23 సంవత్సరానికిగాను ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై 9.7 జిపిఎ సాధించి కాగజ్ మద్దూర్ ఉన్నత పాఠశాల నుండి రమ్యశ్రీ టాపర్‌గా నిలిచింది. ఈ మేరకు పదవ తరగతిలో టాపర్‌గా నిలిచిన సిహెచ్ రమ్యశ్రీ త్రిబుల్‌ఐటి బాసరకు కు ఎంపిక అయ్యారు.. ఈసందర్భంగా రమ్యశ్రీ తల్లిదండ్రులతో పాటు కాగజ్‌మద్దూర్ గ్రామ సర్పంచ్ శివకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం త్రిబుల్ ఐటి కి ఎంపికైన సిహెచ్ రమ్యశ్రీ ని అబినందించారు.

**కొండపాక విద్యార్థినికి అభినందనలు...**

**కొండపాక, జులై 4, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతిలో 9.7 జిపిఎ పాయింట్లను సాధించి త్రిపుల్ ఐటి బాసరలో సీటు సాధించినందుకు మంగళవారం విద్యార్థి చింతల సంపత్‌ను హెచ్ఎం రాజశ్రీ, ఎస్ఎంసి చైర్మన్ రాములు, ఉపాధ్యాయులు రామస్వామి తదితరులు అభినందించారు. అదే విధంగా వచ్చే విద్యా సంవత్సరంలో కూడా ఎక్కువ మంది 100 శాతం ఉత్తీర్ణతతో 10 జిపిఎ సాధించి త్రిపుల్ ఐటిలో సీట్లు సాధించేలా కృషి చేయాలని ప్రసుత ం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హారతి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, జలజ, బాలమల్లయ్య, నిర్మల, భిక్షపతి పాల్గొన్నారు.

హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్

## డాక్టర్ నీరజకు మరో అరుదైన గుర్తింపు

**ములుగు, జులై 4 (ప్రభాతవార్త):** శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ బి.నీరజప్రభాకర్‌ను ఆంధ్ర ప్రదేశ్‌లోని పెదవేగిలోగల భారతీయ ఆయిల్ ఫామ్ పరిశోధన సంస్థ రీసెర్చ్ అడ్వైజరీ కమిటీకి చైర్మన్‌గా భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఉద్యాన విజ్ఞాన డివిజన్ ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం మండలకేంద్రం ములుగు ఆర్టికల్చర్ యూనివర్శిటీలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను భారతీయ ఆయిల్ ఫామ్ పరిశోధన సంస్థ రీసెర్చ్ అడ్వైజరీ కమిటీకి చైర్మన్‌గా నియమించడం వల్ల మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. దేశంలోనే నూనె గింజల కొరత తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం తనదైన శైలిలో ఆయిల్‌ఫామ్ సాగుకు భారీ ప్రణాళికలు రచించి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుందన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. భారీఎత్తున సాగుకు సమాయత్తమౌతున్న నేపథ్యంలో రైతులకు ఆయిల్‌ఫామ్ సాగు లాభసాటిగా ఉండేందుకు అలాగే నాణ్యమైన అధిక ఆయిల్‌ఫామ్ గెలలు సాధించేందుకు గానూ అవసరమైన పరిశోధన, తదితర సాంకేతిక అంశాలపై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. రైతులు ఆయిల్‌ఫామ్ సాగు చేయడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్ సాగుకు అనుకూలమైన వాతావరణం కలిగి ఉన్నదని, గెలల దిగుబడి, నూనె రికవరీ ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మెరుగ్గా ఉంది అని తెలిపారు. భవిష్యత్తులో ఆయిల్‌ఫామ్ పంటకు చిరునామాగా తెలంగాణ ఎదగనున్నదని పేర్కొన్నారు.

## పేదలందరికి దళిత బంధు అందించాలి

**-కెవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు**

**కంగ్టి, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం మండలంలోని అర్హులైన నిరుపేద దళితులందరికి అందేలా చర్యలు తీసుకోవాలని మండల కెవిపిఎస్ అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, దాస్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం కంగ్టిలో స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబాలకు 10లక్షలు దళిత బంధు కింద అందచేయాలని సూచించారు. కంగ్టి మండలంలో ఇంత వరకు ఏ ఒక్కరికి దళిత బంధును అందించలేదని విచారం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సరిపడా బడ్జెట్ కేటాయించకుండా ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. దళిత బంధు పథకంలో అర్హులైన దళితులకు 10లక్షలు మంజూరు చేసేంత వరకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, కెవిపిఎస్‌లు న్యాయమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## విధుల్లో కండక్టర్‌కు గుండెపోటు .. మార్గమధ్యలో మృతి

**అక్కన్నపేట, జులై 4,ప్రభాతవార్త :** హన్మకొండ నుండి నిత్యం అక్కన్నపేటకు వచ్చే ఆర్టీసి బస్‌లో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ ఎన్ రవీందర్‌కు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటన సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో జరిగింది. హన్మకొండ అర్బన్ జిల్లా ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎన్ రవిందర్ మంగళవారం సాయంత్రం అక్కన్నపేట బస్‌లో విధులు నిర్వహిస్తూ అక్కన్నపేటకు చేరుకున్న కొద్దిసేపటికే గుండెపోటు రావడంతో అక్కన్నపేట ఎంపిటిసి సభ్యులు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు వర్షంలో సైతం కండక్టర్‌కు పిసిఆర్ చేసి 108అంబులెన్స్‌లో హుస్నాబాద్ ఆసుపత్రికి తరలించారు.చేరుకున్న అతడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే రవిందర్ మృతిచెందినట్లు ప్రకటించారు.

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు నివాళులు



అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

నిజాంపేట్,జూలై4 ప్రభాతవార్త: స్వాంతత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు మన్యం పులి అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామ రాజు క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు మంగళవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పాల్గొని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతమాత స్వేచ్ఛ కోసం అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం, త్యాగం చిరస్మరణీయమని, వారి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అపాల్గొన్నారు.

### అల్లూరి సీతారామరాజుకు నివాళులు అర్పించిన కూన శ్రీశైలంగౌడ్



అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కూన శ్రీశైలంగౌడ్

**జీడిమెట్ల..** మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల సంద ర్భంగా మంగళవారం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి లోని అపురూప కాలనీలో మాజీ ఎమ్మెల్యే, బీజేపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సాయిబాబానగర్‌లో నిత్యావసర సరుకులను స్థానికులకు పంపిణీ చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు భారత దేశ బానిస సంకెళ్ళ విముక్తి కోసం చేసిన పోరాటాలు, త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**జంపనప్రతాప్**



బోయిన్‌పల్లిలో అల్లూరికి నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్,జూలై 4 ప్రభాతవార్త: ఆంగ్లేయులను గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు పోరాట ప్రతిమ, స్వామి వివేకానంద బోధనలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగు జాడల్లో నడువాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. 1వ వార్డు బోయిన్‌పల్లి ఎస్వామి వివేకానంద సంక్షేమ సంఘం అధ్యక్షుడు మద్ది భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శిశిరాజ్ యాదవ్‌ల ఆధ్వ ర్యంలో మంగళవారం బోయిన్‌పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు 125వ జయంతి, స్వామి వివేకానంద 121వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి, అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఎసభ్యులు దయానంద్ యాదవ్, ప్రకాశ్ యాదవ్, మల్లేశ్ యాదవ్, ముత్యాలు, జ్యాన్ ప్రకాశ్, బాల్‌రాజ్, క్రిష్ణ, శ్రీకిషన్, మధు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

**అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు**

ధర్నాచౌక్, జూలై 4, ప్రభాతవార్త: వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశంలో సుమారు 8 శాతం ఉన్న దివ్యాంగులకు ఇప్పటి వరకు రాజకీయ రిజర్వేషన్ ఏ రాజకీయ పార్టీ ఇవ్వలేదని, అందువల్లనే దివ్యాంగులకు పార్లమెంట్‌లో, అసెంబ్లీలో గ్రామస్థాయిలలో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలకు, బీసీలకు, మహిళలకు, చిన్నపిల్లలకు ప్రత్యేక కమీషన్ ఏర్పాటుచేసిన ప్రభుత్వం వికలాంగులకు మాత్రం ప్రత్యేక కమీషన్ ఏర్పాటుచేయకపోవటం దురదృష్టకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే వికలాంగులకు ప్రత్యేక జాతీయ కమీషన్ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల సాధనకై ఆగస్టు 2న చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమంలో వికలాంగులందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శివరాత్రి రాజయ్య, మహంకాళి రవీందర్, శ్రీనివాస్, ఉమ పాల్గొన్నారు.

## బ్రిటీష్ సైన్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

ధర్నాచౌక్, జూలై 4, ప్రభాతవార్త: పరాయి పాలన నుండి భారతదేశ విముక్తి కోసం బ్రిటీష్ సైన్యాన్ని గడగడలాడించిని మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా కొనియాడారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరిం చుకుని ట్యాంక్‌బండ్‌పై నున్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి టీడీపీ నేతలతో కలసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితాన్ని ఈ తరం యువత స్పూర్తిగా తీసుకుని నేటి నిరంకుశ పాలనపై పోరాడాల ని పిలుపునిచ్చారు. ఆ మహనీయుని చరిత్ర భావితరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా ఆయన కాంస్య విగ్రహా లను ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, శ్రీనివాస్, తెలుగు యువత శ్యాం, నర్సింహగౌడ్, సత్యనారాయణ, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**దండు రామ్ చందర్ ఆకస్మిక మరణం పట్ల సంతాపం:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చార్మినార్ నియోజకవర్గంకు చెందిన పురానాపూల్ డివిజన్ మాజీ అధ్యక్షులు దండు రామ్ చందర్ ఆకస్మిక మరణం పట్ల సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా మరియు కమిటీ నేతలు తీవ్ర సంతాపం తెలియచేశారు. దండురామ్ చందర్ పార్టీకోసం నీతి, నిజాయితీలతో నిస్వార్ధంగా ఎన్నో సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాల రాజ్‌గౌడ్, శ్రీనివాస్, శ్యాం, నరసింహగౌడ్ పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులతో నిజాంపేట మేయర్ సమీక్షా సమావేశం

నిజాంపేట్,జూలై4 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం ఉన్నాతాధికారులతో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, వర్షాకాలం దృష్ట్యా కార్పొరేషన్ పరిధిలోని రోడ్లు, డ్రైనేజీ, ఎస్ఎన్‌డీపీ నాలా నిర్మాణ పనులు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, పురాతన నిర్మాన సముదాయాలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు, శానిటేషన్, ఎలక్ట్రీషియన్, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అంశాలు, ఆషాడమాస భోనాల ఉత్సవాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆలయాల అలంకరణ, ప్రజల రక్షణ ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో చర్చించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య



దొడి కొమురయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

హైదరాబాద్, జూలై 4 ప్రభాతవార్త: తెలంగాణ బీసీ జాగృతి అచ్చిని రమేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో అంబర్‌పేట అలీకేఫ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెపి.మురళీకృష్ణ హాజరై ప్రసంగించారు. భూమికోసం, బానిస బంధాల నుంచి విముక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నడుం బిగించి తెలంగాణ సాయుధ పోరాటంలో వీర మరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొరల కుట్రలతో చిందించిన కొమురయ్య రక్తంతో తెలంగాణ రక్తసిక్తమైందని, బంచాన్ దొర కాళ్ళుమొక్కుతా అంటూ దొరల పెత్తనంతో నలిగిన వాళ్ళను బంధూకులు చేతబట్టి పోరాడే దిశగా నడిపించిన ధీరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కత్తుల సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.లింగం గౌడ్, కార్యదర్శులు పాతకోటి మహేష్, వేణుగోపాల్, దిలీప్‌కుమార్ నేత, ప్రశాంత్‌మూదిరాజ్ పాల్గొన్నారు.

## ఎఆర్‌కె హోమ్స్ సమస్యలు పరిష్కరిస్తాం

**ఎమ్మెల్యే మైనంపల్లి హానుమంతరావు**



వినతి పత్రం అందిస్తున్న కాలనీ వాసులు

అల్వాల్, జూలై 4 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను సానుకూల దృక్పధంతో పరిష్కారం చూపుతున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హానుమంతరావు తెలిపారు. మంగళవారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని ఎఆర్‌కె హోమ్స్‌ను ఇంజనీరింగ్ అధికారులుతో కలిసి పరిశీలించారు. డ్రైనేజీ, రోడ్లు సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యలు అన్నింటిని త్వరితగతిన తీర్చాలని ఆయా శాఖల అధికారులను మైనంపల్లి అదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఇ మహేష్, ఎఇ స్వాతి శానిటరీ సూపర్ వైజర్ ప్రభాకర్‌తో పాటుగా బిఆర్ఎస్ నేతలు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పుట్నాల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

**బాక్స్ డ్రైన్ పనులకు శంఖుస్థాపన..** వెంకటాపురం డివిజన్ పరిధిలోని కమలాలయ కాలనీ వేద్ విహార్ బాక్స్ డ్రైన్ పనులను స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కలిసి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. కాలనీ వాసులు సమస్యలు అన్నింటికి పరిష్కారం చూపుతామని మైనంపల్లి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనీల్ కిషోర్, భాస్కర్, శ్యాంసుందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

**అంబర్‌పేట్ బిఆర్ఎస్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి**



కార్యక్రమంలో పాల్గొన్న సుధాకర్‌రెడ్డి, పులిజగన్, విజితారెడ్డి

హైదరాబాద్, జూలై 4,ప్రభాతవార్త: మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం విశేషమైన కృషి చేస్తుందని అంబర్‌పేట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్‌లో లారా ఉమెన్స్ క్లౌడ్ కిచెన్‌ను సందర్శించారు. ఈసందర్భంగా ఎడ్లసుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫుడ్ ఇండస్ట్రీలో పాల్గొనడం చాలా హర్షణీయమన్నారు. వీరికి కావాల్సి న సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని క్వాలిటీ శుభ్రత పాటిస్తే వ్యాపారం తప్పక అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులిజగన్, విజితారెడ్డి, జనార్ధన్, జెడి రాహుల్, దిలీప్‌కుమార్, బాబాగౌస్‌పాషా, మహేష్‌గంగాపుత్ర, వినోద్‌కుమార్, శ్రీనివాసులు, లత, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి,జూలై 4 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈనెల 5వ తేదీ బుధవారం ఉదయం 9.30 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నూర్‌కాలనీ, రిజ్వాన్ కాలనీ,కింగ్స్ కాలనీ,మధ్యాహ్నం 1.30 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలు వరకు శాస్త్రిపురం,ఒవైసీ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నుట్లు కాటెదన్ విద్యుత్ ఆఫరేషన్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## అల్లూరి పోరాట స్పూర్తి యువతరంకు మార్గదర్శకం కావాలి

సైఫాబాద్, జులై 4 ప్రభాతవార్త:దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీషవారి గుండెల్లో నిదురించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్పూర్తి నేటి యువతరంకు దేశభక్తిపై మార్గదర్శకం కావాలని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు సూచించారు. అల్లూరి 125వ జయంతి కార్యక్రమం మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ అల్లూరి లాంటి ఎంతో మంది త్యాగ ధనులు, స్వాతంత్ర్య సమర యోధులు సాధించిపెట్టిన ఈ స్వాతంత్ర దేశాన్ని కాపాడుకోవాలని, శత్రు దేశాల గుండెల్లో నిదురించాలని, దేశ సమగ్రత, సమైక్యతల కోసం కృషి చేయాలని యుతకు పిలుపునిచ్చారు. అలాగే రోజురోజుకు పెరిగిపోతున్న అవినీతి, అక్రమాలు, విచ్ఛిన్నకర శక్తుల ఆగడాలను అరికట్టాలని, వారి గుండెల్లో నిదురించాలని యువతను కోరారు. అంతకు ముందు అల్లూరి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ జయంతి కార్యక్రమంలో పార్టీ నాయులు కె.రాములు, యాదయ్య, వెంకటేశం, లక్ష్మి, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి శాశ్వత పరిష్కారానికి చర్యలు

**కార్పొరేటర్ పావనీ వినయకుమార్**



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, జూలై 4 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని మంచి నీటి ఎద్దడికి శాశ్వత పరి ష్కారం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ కుమార్ అన్నారు. మంగళవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ పంచముఖ దేవాలయం వ్ద రూ.13.75లక్షల వ్యయంతో చేపట్టిన నూతన పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో పాటు జలమండలి డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్‌తో కలిసి పరిశీలించారు. ఆర్టీసిక్రాస్‌రోడ్స్ ప్రధానరహదారి కావడంతో వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఎక్కువ కాలం ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. 'టి' జంక్షన్ ఏర్పాటుతో డివిజన్‌లో నెలకొన్న మంచినీటిలో ప్రెషర్ సమస్యను అధిగమించవచ్చన్నారు.

## విద్యాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

చిక్కడపల్లి, జూలై 4 ప్రభాతవార్త: విద్యాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రముఖ విద్యావేత్తలు గడ్డం వంశీ, రోష్నీ వంశీ పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచి విద్యాబుద్దలు నేర్పితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని కాకాస్ అంబేద్కర్ విద్యాసంస్థలో నూతనంగా ఏర్పాటు చేసిన చిన్నారుల పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. చిన్నారులలో మానసిక, శారీరక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి పాఠశాలలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. మాంటిసరీ విద్యాశాఖ ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయన్నారు. మాజీ కేంద్ర మంత్రి, కార్మికపక్షపాతి గడ్డం వెంకటస్వామి ఆశయాలకు అనుగుణంగా తమ కుటుంబ సభ్యులు విద్యాభివృద్ధికి పాటుపడడం ఆనందంగా ఉందన్నారు.



బస్తీవాసులతో మాట్లాడుతున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

## రామారావునగర్ వాసులను అదుకోవాలి: మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జులై 4 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లోని రామారావునగర్‌బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. మంగళవారం ఆ బస్తీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితం ఆలె నరేంద్ర ఎమ్మెల్యేగా, డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా రామన్‌గౌడ్ ఉన్న సమయంలో పేదలకు ఇళ్ళు నిర్మించి కేటాయించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆ ఇళ్లు శిధిలావస్థకు చేరుకున్నాయని, వారి పిల్లలు పెరిగి పెద్దవారైనారని, ఇళ్ళలో నివసించడానికి సరిపోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. తక్షణమే వారికి నూతనంగా ఇళ్ళు నిర్మించి కేటాయించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామన్‌గౌడ్, నగర నాయకులు మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే

కొంపల్లి, జూలై4 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వివిధ డివిజన్‌లలో చేపడుతున్న అభివృద్ధి పనులపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే మంగళవారం మంత్రి కేటీఆర్‌ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దూలపల్లి బ్రిడ్జి, ఫాక్స్‌సాగర్ నాలా, కోల్‌నాలా, హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్‌బి,లింకు రోడ్లు తదితర అభివృద్ధి పనులపై మంత్రి కేటీఆర్‌తో చర్చించారు. అదే విధంగాని జాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్ఎన్‌డీపీ తదితర అభివృద్ధి పనులలో ఆటంకాలు కలగకుండా చూడాలని, అభివృద్ధి పనులన్ని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రిని కోరారు. సానుకులంగా స్పందించిన మంత్రి కేటీఆర్ ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యం

**కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



హైదర్షాకోట్‌లో హాత్‌సే హాత్ జోడో యాత్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నార్సింగి, జూలై 4 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని 5.వ,వార్డులో కాంగ్రెస్ పార్టీ హాత్‌సే హాత్ జోడో యాత్రను మంగళవారం చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కార్పొరేషన్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి, కార్పొరేటర్ ఎస్.శ్రీనాథ్‌రెడ్డిలు ఇంటింటికి తిరిగి వచ్చే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓట్లేయాలని ప్రజలను కోరారు. సుపరిపాలన రావాలంటే మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్ రావాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా భారీ జన సమీకరణ చేసి ఓట్ల జాతర ప్రారంభమైందని ప్రజలు చర్చించుకునేలా చేశారు. ఇన్నాళ్ల సప్పగా సాగిన ఈ యాత్ర ఐదో వార్డుకు రాగానే కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి చొరవతో ఊపుమీద కొనసాగింది. భారీ జెండాలు పట్టుకొని కార్యకర్తలు ఐదో వార్డులో తిరిగారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను గడప గడపకు తీసుకెళ్లి, ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామన్నారు. నిత్యవసర వస్తువులు, పెట్రోలు ధరలు చుక్కలనంటుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. మోదీ, కేసీఆర్‌ల నిరంకుశ పాలనకు పాతర వేసే రోజులు దగ్గర పడ్డాయన్నారు. మేము ఎక్కడ పాదయాత్ర చేసినా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని తెలిపారు. ప్రజల అండ, మద్దతు చూస్తుంటే ఈ దఫా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని కనిపిస్తుందన్నారు. దళితులు, బిసిలు, మైనార్టీలు, యువత, మహిళలు, రైతులు ఇలా అన్ని వర్గాల వారిని మోసం చేసి, మాయ మాటలతో గారడి చేస్తూ పాలన చేస్తున్న సీఎం కేసీఆర్ పీఠం కదిలిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, విష్ణు, సంగారెడ్డి, శ్రీనివాస్, అరుణ, సువర్ణ, ఫణి, సలీం, సత్య, సందీప్, రవీందర్, రాజు, బాలకృష్ణ, భాగ్యరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ అక్కన్న మాదన్న దేవాలయం కమిటి ప్రతినిధులు

## ఉప్పుగూడ మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

చార్మినార్,జూలై 4 ప్రభాతవార్త : హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న మహంకాళీ ఆలయం 75వ బోనాల వజ్రోత్సవాలు సందర్భంగా ఆలయ కమిటి కార్యదర్శి కె.దత్తాత్రేయ సుల్తాన్‌షాహి దేవాలయంలో ఉప్పుగూడ శ్రీ మహంకాళీ దేవాలయంలో శ్రీ అక్కన్న మాదన్న మహంకాళీ ఆలయం కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పి. క్రాంతి కుమార్ కుటుంబ సభ్య లు అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు రామ్‌దేవ్ అగర్వాల్, సలహాదారులు ఆవుల భరత్ ప్రకాష్,కోశాధికారి సతీష్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిసి బంధులో నాయిబ్రాహ్మణులకు ప్రాధాన్యత కల్పిస్తాం : మర్రి రాజశేఖర్ రెడ్డి



నాయిబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని మర్రి రాజశేఖర్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్న సంఘం ప్రతినిధులు

కంటోన్మెంట్,జూలై 4 ప్రభాతవార్త: ప్రభుత్వం నుంచి నాయిబ్రాహ్మణులకు బిసి బంధు వచ్చేందుకు తనవంతు కృషి చేస్తామని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ 5వ వార్డు, జిహెచ్ఎంసి మారేడ్‌పల్లి ప్రాంతాల్లో నివాసం ఉంటున్న నాయిబ్రాహ్మణులు సంఘం ప్రతినిధులు మంగళవారం మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నాయిబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని బిసి బంధులో అధిక ప్రాధాన్యత కల్పించాలని నాయిబ్రాహ్మణ సంఘానికి కమ్యూనిటీ హాల్ స్థలం కెటాయించాలని సంఘం అధ్యక్షుడు హన్మంత్ ఆయన దృష్టి తెచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుడు పెద్దాల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ : మంత్రి తలసాని



వివిధ దేవాలయాలకు ఆర్థిక సహాయం చెక్కులు అందిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట జులై 4,ప్రభాతవార్త : దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయాలకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణా రాష్ట్రం మాత్రమే నని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.దేశంలోనే దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకే దక్కుతుందన్నారు.మంగళవారం సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయం వద్ద ఆషాడ బోనాల సందర్భంగా వివిధ దేవాలయాలకు అందించే ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి తలసాని పంపిణీ చేసారు.సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని 167దేవాలయాల నిర్వాహకులకు ఒక కోటి 13లక్షల రూపాయల విలువైన చెక్కులను మంత్రి అందజేసారు.ముందుగా అమ్మ వారికి బోనాల సందర్భంగా సమర్పించనున్న చీరె తయారీ పనులను మగ్గంపై మంత్రి తలసాని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను అనేక దేశాలలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని, అన్ని దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించడం కోసం ప్రభుత్వం 15కోట్ల రూపాయలను విడుదల చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు టి.మహేశ్వరి, కొలను లక్ష్మి,కుర్మ హేమలత,మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్,కొసికే కిరణ్మయి,ఉప్పల తరుణి నాయి.నామన శేషుకుమారి,ఆకుల రూపా,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కృష్ణ,మహంకాళీ,బల్కంపేట ఆలయాల ఛైర్మన్లు రమేష్,సాయిబాబాగౌడ్,ఈ ఓ లు మనోహర్ రెడ్డి,ఎస్.అన్నపూర్ణ,వివిధ ఆలయాల కమిటీ సభ్యులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ పర్మిట్‌రూంలో వ్యక్తి అనుమానాస్పద మృతి

**వైన్స్ బయటపడవేసిన సిబ్బంది**



జె.నాగేష్ అలియాస్ నాగి (పాతచిత్రం)

నాచారం, జులై 4 ప్రభాతవార్త: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి వైన్ షాపులో మృతి చెందిన సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాదితుల కథనం ప్రకారం.. నాచారం ఎరుకల బస్తీకి చెందిన జె.నాగేష్ అలియాస్ నాగి(32) వృత్తి రిత్యా పేయింటర్ పని చేస్తున్నాడు. ఇతనికి బార్య మహేశ్వరీ, కుమారుడు రిషికార్తిక్ ఉన్నాడు. ఇదిలా ఉండగా తన స్నేహితులతో కలసి నాచారం ప్రధాన రోడ్డులో ఉన్న కనకదుర్గా వైన్స్‌లో మద్యం సేవించాడు. అతనితో కలిసి వచ్చిన స్నేహితులు వెళ్లిపోయారు. కాని నాగేష్ అక్కడే మద్యం సేవిస్తూ రాత్రి పొద్దుపోయే వరకు అక్కడే ఉన్నాడు. రాత్రి షాపు మూసి వేసే సమయంలో అతను కిందపడి అపస్మా రక స్థితిలో సిబ్బందికి కనిపించాడు. దీంతో షాపు సిబ్బంది చనిపోయాడను గ్రహించి అతనిని షాపు బయట పడవేసి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న నాగి కుటుంబ సభ్యులు వైన్ షాప్ వద్దకు వచ్చిచూడటంతో అతను వైన్ షాప్ ముందు పడి కనిపించాడు. కాని అతను డీహైడ్రేషన్‌తో అప్పటికే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృత దేహాన్ని గాంధీకి తరలించారు.

**తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల వైన్ షాపు ముందు ఆందోళన**

తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి కుటుంబ సభ్యులు వైన్స్ షాపు ముందు ధర్నా చేశారు. వైన్స్ సిబ్బంది అపస్మారక స్థితిలో పడివున్న తన భర్త నగేష్ వైన్స్ సిబ్బంది పట్టించుకోలేదని కనీసం పోలీ సులకు గాని, 108కు గాని సమాచారం ఇవ్వ లేదని మృతుడి బార్య మహేశ్వరీ తన ఆవేదన వ్యక్తం చేసింది. వైన్స్ షాపులోకి వెళ్లి వైన్స్ బాటిల్స్‌ల ను పగులగొట్టి తమ ఆవేదనను వెలుబుచ్చారు. దర్నాతో దిగి వచ్చిన షాపు యజమానులు మృతుడి కుటుంబానికి రూ.5.50లక్షలు ఇచ్చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బోనాల ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్



దేవాలయాల వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 4 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ఈ నెల 9వ తేదీన జరగనున్న బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం దేవాలయాల కమిటి ప్రతినిధులతో కలిసి పలు దేవాలయాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా కనకదుర్గమ్మ గుడి, కట్ట మైసమ్మ,తో పాటు అన్ని దేవాలయాలు వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో దేవాలయాల కమిటి అధ్యక్షులు అక్కెం కృష్ణ యాదవ్,ప్రధాన కార్యదర్శి రావుల భాస్కర్,కోశాధికారి అనిల్ కుమార్ పాల్గొన్నారు.


వేలం పాటలు నిర్వహిస్తున్న అలయ చైర్మన్, అధికారులు

## వేలంపాటలో స్వామివారికి రూ.26 లక్షల ఆదాయం

**కొమురవెల్లి, జూలై 4, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయంలో మంగళవారం చైర్మన్ గీస బిక్షపతి, ఈవో బాలాజీ ఆధ్వర్యంలో పలు దుకాణాలకు వేలంపాట నిర్వహించారు. వేలం పాటలో స్వామివారికి రూ.26 లక్షల అదాయం వచ్చినట్లు చైర్మన్, ఈవో తెలిపారు. ఎల్లమ్మ దేవాలయం వద్ద కొబ్బరికాయలు అమ్మటానికి రూ.20 లక్షల వేలం పాట కోరమీసాలు అమ్మడానికి రూ. 6 లక్షల బహిరంగ వేలం పాట పాడి ఇద్దరు వ్యక్తులు హక్కులను సాధించుకున్నారని తెలిపారు. తల నీలాలు, కొబ్బరిముక్కలు, వస్త్రాలు, ఒడిబియ్యం, పసుపు పొగుచేసుకొను వేలంపాటలకు సరైన పాటరానందున వాయిదా వేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో అంజయ్య, అలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, డైరెక్టర్లు సౌజన్యరెడ్డి, రఘువీరారెడ్డి, బుచ్చిరెడ్డి, గిరిధర్, సూపరిటెండెంట్ నీల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పనిచేయాలి


బిజెపి నాయకులు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కొండపాక, జూలై 4, ప్రభాతవార్త :** బిజెపి బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని గజ్వేల్ నియోజకవర్గం కన్వీనర్ వరగంతం సాయిబాబా అన్నారు. మంగళవారం కొండపాక మండలంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద పార్టీ ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యవర్గం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కింది స్థాయి నుండి బిజెపిని బలోపేతం చేస్తు ప్రజాసమస్యలపై పోరాడలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు 6 నెలల పాటు పార్టీకి ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ తీసుకొచ్చిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. తమిళనాడు నుండి వచ్చిన విస్తారక్ దేవరాజు పార్టీ సంస్థాగత విషయాలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం మండల కమిటీని అధ్యక్షుడు విస్తరించారు. కార్యక్రమం లో నాయకులు కుడిక్యాల రాములు, గడ్డమిది రామస్వామి, దాసరి భాను చందర్, అరేపల్లి లింగం, సుంచు ఉపేందర్, బర్రె కిషన్, వడ్లకొండ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. అందకు ముందు వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద బైకు ర్యాలీ నిర్వహించారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న ఎంపిపి కొత్త పుష్పలత

**దుబ్బాక, జూలై 4, ప్రభాతవార్త :** మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి క్యాంపు అఫీస్‌లో ఈనెల 4 నుంచి 13 వరకు ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను అమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ తొలి రోజు 1500 మంది యువతి, యువకులు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సురక్షితమైన ప్రయాణానికి ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రేకులకుంట దేవస్థానం చైర్మన్ రొట్టె రమేష్, పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాష్, చిన్ననిజాంపేట సర్పంచ్ షేర్ల రచన,దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు పాపని సురేష్‌గౌడ్, కొత్త కిషన్‌రెడ్డి, చింత కృష్ణ, బాణాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజల మనోభావాలు దెబ్బతీసినవారిపై చర్యలు

**-మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**


మాట్లాడుతున్న ఎన్‌సి.రాజమౌళి

**గజ్వేల్, జులై 4 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఇలాంటి సంఘటనలు జరుగడం దురదృష్టకరమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ గజ్వేల్ చరిత్రలో ఇలాంటి సంఘటనలు ఎన్నడూ జరగలేదని, శివాజీ విగ్రహం వద్ద అసాంఘిక చర్యకు పాల్పడిన వ్యక్తిని చట్టం కఠినంగా శిక్షిస్తుందని, రెండువర్గాల ప్రజలు శాంతియుతంగా సమన్వయం పాటించాలన్నారు. అన్ని కులాలను, మతాలను ప్రతి వ్యక్తి గౌరవించాలని అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టం తన పని తాను చేసుకుంటుందని, ఇలాంటి వ్యవహారాలలో ఎవరూ తలదూర్చరాదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేత

**మెదక్ అర్బన్, జూలై 4 ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ నియోజకవర్గంలోని వివిధ మండలాల పరిధిలోని 80 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరైన రూ.46,40,000 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం. గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, ఆర్‌కె. శ్రీనివాస్, నార్సింగి మండల వైస్ ఎంపీపీ సుజాత శంకర్, చల్మేడ, నిజాంపేట ఎంపీటీసీలు బాల్‌రెడ్డి, పప్పుల లహరి కిష్టారెడ్డి, నాయకులు లింగారెడ్డి, రాగి అశోక్, ప్రభురెడ్డి, సాంబశివరావు, మ్యాకల సాయిలు, శివరామకృష్ణ, శ్రీనివాస్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల సతీష్, బీఆర్ఎస్వీ నవీన్, కాసపురం కిరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి


హుస్నాబాద్‌లో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం


గుడికందులదొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిఎం కెసిఆర్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తితో ముందుకు సాగుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజారాధాకృష్ణశర్మ అన్నారు. అమరవీరుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో మంగళవారం బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం చైర్మన్ పోచబోయిన శ్రీహరియాదవ్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. దొడ్డి కొమురయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఏ సమాజమైనా ముందుతరాల త్యాగాన్ని రేపటి తరానికి అందించాల్సినబాధ్యత అందరిపై ఉందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దొడ్డి కొమురయ్య అమరత్వం మలుపు తిప్పిందన్నారు. లక్షలాది ఎకరాల భూ పంపిణీ, వేలాది గ్రామాల విముక్తికి దారులేసిందన్నారు. కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిందం రాజమల్లయ్య, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్, కురుమ యువత అధ్యక్షులు కోటగిరి ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో యాదవ, కురుమ సంఘం నాయకులు, అధికారులు బొల్లు రాము యాదవ్, పయ్యావుల ఎల్లం యాదవ్,నారాయణ, కుమార్ యాదవ్, నర్సింలుయాదవ్, రాజు, తిరుపతి, నాగరాజు, వెంకటేష్, సతీష్, మల్లేశం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


సిద్దిపేటలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ట్యాంక్‌బండ్‌పై కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి**

**హుస్నాబాద్ రూరల్, జూలై 4, ప్రభాతవార్త :**

హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కురుమ యువత చైతన్య సమితి నాయకులు సురు ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కురుమ యువత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వీర్ల లింగయ్య, మ్యాకల ఒదయ్య, కోట అశోక్, చెంచు సంపత్, మ్యాకల రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**గుడికందుల గ్రామంలో...**

**తొగుట, జూలై 4, ప్రభాతవార్త :**

మండలపరిధిలోని గుడికందుల గ్రామంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి కురుమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కన్నయ్యగారి హరి కృష్ణారెడ్డి, సర్పంచ్ గంగనిగల్ల మల్లయ్య, గ్రామస్తులు పులి యాదయ్య, పులి రాజు, గురువారెడ్డి, బైరగౌడ్, బైరారెడ్డి, బాలరాజు,ఈశ్వర్, మల్లయ్య, బీరయ్య, కృష్ణ, రాములు,పెంటయ్య, బైరయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**కొండపాకలో...**

**కొండపాక, జూలై 4, ప్రభాతవార్త**

దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని కొండపాకలో మంగళవారం కురుమ సంఘం మండల అధ్యక్షుడు, జిల్లా ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి అని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలోను ఆయన స్ఫూర్తిని కొనసాగించరన్నారు. దొడ్డి కొమురయ్య పోరాట పటిమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆయన వర్ధంతి, జయంతిలను అధికారికంగా నిర్వహించటం శుభపరిణామం అన్నారు.

## డ్రమ్ సీడర్ ద్వారా వరి నాటుపై అవగాహన

**వెల్దుర్తి, జూలై 4 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు తోట నర్సింలు పొలంలో డ్రమ్ సీడర్ ద్వారా వేసే వరి నాటును వ్యవసాయ విస్తరణ అధికారి వందన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ నారుమడి పద్ధతిలో ఎకరాకు 25-30 కేజీల విత్తనం అవసరం అవుతుందని, నారుమడి పెరగడానికి 30 రోజుల సమయం పడుతుంని, వరి నాట్ల కోసం కూలీలకు ఎకరాకు 5-6 వేల రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు. డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతి నాటు వేసుకుంటే ఎకరానికి 8-12 కిలోల విత్తనం మాత్రమే అవసరం ఉంటుందని, కూలీల ఖర్చు ఉండదన్నారు. రైతు కుటుంబమే విత్తనం వేసుకోవచ్చన్నారు. ఎకరాకు 6-8 వేల ఖర్చు మిగులుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు


నిధుల విడుదల ప్రతిని చూపిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**చిన్నశంకరంపేట, జూలై 4, ప్రభాతవార్త:** మండల పరిధి కామారం తండాలో నూతనంగా నిర్మించే సీసీ రహదారి నిర్మాణానికి రూ.10లక్షల రుపాయలు నిధులు మంజూరయ్యాయని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజులు తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేటలో వారు మాట్లాడుతూ నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి తండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బిక్షపతి, అంజిరెడ్డి, ప్రభాకర్,శ్రీను, సత్యగౌడ్, తీగుళ్ల స్వామి తదితరులున్నారు.

## విద్యార్థుల కోసం బస్సు వేయాలి


గ్రామాలకు బస్సు నడిపించాలని కోరుతూ వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**రామాయంపేట, జూలై 4, ప్రభాతవార్త:** రామాయంపేట మండలం లక్ష్మాపూర్, కాట్రియాల, పర్వతాపూర్, కిషన్‌తండా, దంతపల్లి గ్రామాల్లోని విద్యార్థుల చదువుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మెదక్ డిపో మేనేజర్‌కు ఆయా గ్రామాల సర్పంచులు వినతి పత్రం అందించారు. ఈ విషయంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి డిపో డిఎంకు చరవాణిలో మాట్లాడారు. దీంతో డిపో మేనేజర్ స్పందించి బుధవారం నుండి విద్యార్థులు, గ్రామ ప్రజల కోసం బస్సు సౌకర్యం కల్పిస్తామని హామి ఇచ్చారు. ఉదయం 6:30 గంటలకు మెదక్ నుండి దంతపల్లికి రావడం జరుగుతుందని, అలాగే సాయంత్రం 5:30గంటలకు రామాయంపేట బస్టాండ్ నుండి బయలుదేరు తుందని తెలిపారు. 5 గ్రామపంచాయతీలకు బస్సు సౌకర్యం కలుగుతుందని, విద్యార్థులందరూ బస్‌పాస్ తిసుకోవాలని సర్పంచి శ్యామ్ తెలిపారు.

## బాలికల హాస్టల్‌లో పనిచేయటానికి దరకాస్తులు ఆహ్వానం

**మెదక్, జులై 4, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లిలోగల మొడల్ స్కూల్‌కు అనుభంద మైన బాలికల హాస్టల్ నందు పనిచేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కెజిబివి ప్రత్యేకాధికారి శ్వేత తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జక్కపల్లిలోని బాలికల హాస్టల్ నందు పని చేయుటకుగాను కేర్ టేకర్ 1, హెడ్ కుక్ 1,అసిస్టెంట్ కుక్కర్ 2 పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు కేర్ టేకర్ కు ఏదైనా డిగ్రీ, బిఈడి, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. అదేవిదంగా హెడ్ కుక్కర్ కు పదవ తరగతి పాసై ఉండాలి వంట చేయడంలో అనుభవం ఉండాలన్నారు. కాగా అసిస్టెంట్ కుక్కర్ కు 7 వరతగతి పాసై ఉండాలి తెలిపారు. ఈమేరకు ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు జక్కపల్లిలోని మోడల్ స్కూల్ నందు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేకాధికారి శ్వేత తెలిపారు.



కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## దొడ్డి కొమురయ్యకు నివాళి

**మెదక్ అర్బన్, జూలై 4 ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్యకు జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ ఘన నివాళులర్పించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రైతాంత సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శంకర్, అదనపే బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసీ చెక్కు అందజేత

**వెల్దుర్తి, జూలై 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మానెపల్లి గ్రామానికి చెందిన నారాయణ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం 90 వేల ఎల్‌వోసీ చెక్కును స్థానిక జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డిల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. అనారోగ్యానికి గురైన పేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటుందన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**వెల్దుర్తి, జూలై 4 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తికి చెందిన అనసూయ ఆసుపత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం 60 వేల రూపాయల చెక్కును స్థానిక సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంగళవారం ఆడవారికి ప్రత్యేక వైద్యం : వైద్యాధికారి

**చిన్నశంకరంపేట, జూలై 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వారంలో ఒకరోజు ఆడవారికి ప్రత్యేక వైద్యం అందించాలని ఆదేశించినట్లు మండల వైద్యాధికారి సాయిసింధూ తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 18 సంవత్సరాలు పైబడిన వివాహిత మహిళల కోసం ఆరోగ్య మహిళా క్లినిక్‌ను వారంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తామని తెలిపారు. తన కుటుంబానికి గృహిణి చేస్తున్న సేవల కారణంగా తన ఆరోగ్యంపై దృష్టి సారించడం లేదని, ఫలితంగా క్యాన్సర్ చివరి దశ వచ్చేవరకు గుర్తించలేక పోతున్నామన్నారు. వారి కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని, ఆరోగ్య కేంద్రంలో జనరల్, చెస్ట్,సర్వేకల్, క్యాన్సర్ పరీక్షలతో పాటు మదుమేహం, రక్తపోటు పరీక్షలను చేసి మందులను అందిస్తామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సర్పంచి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**చిన్నశంకరంపేట, జూలై 4, ప్రభాతవార్త:** మండల పరిధి రుద్రారం గ్రామ సర్పంచి మంచాల లక్ష్మణ్ తల్లి రాజమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మంగళవారం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె వెంట జడ్పీటీసీ సభ్యురాలు మాదవి, బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, శ్రీను, ప్రభాకర్,సుధాకర్,సత్యగౌడ్, ప్రసాద్ తదితరులున్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్ఎస్ఎస్వో

**రామాయంపేట,జూలై 4, ప్రభాతవార్త:**

నిరుదపేదంలో కొట్టుమిట్టాడుతున్న ఒక కుటుంబానికి ఎమ్ఎస్ఎస్వో అండగా నిలిచింది. నేనున్నానంటూ ఆ సంస్థ సభ్యులు మందుకు వచ్చారు. వివారాల్లోకి వెళితే.... రామాయంపేట మండలంలని సుతారిపల్లి గ్రామంలో రాగి పెద్ద వాలోళ్ల నర్సింలు అనే రైతు అనారోగ్యం పాలవడంతో కుటుంబం గడిచేది కష్టతరమైంది. ఈ పరిస్థితులలో కనీసం వైద్యం చేయించుకోలేని దీన స్థితిలో ఉండి అప్పుల బారిన పడటంతో, మనస్థాపానికి లోనై నిన్నటి రోజున ఇంట్లో ఉరి వేసుకోని మరణించాడు. ఈ విషయం ఎమ్ఎస్ఎస్వో సభ్యుల ద్వారా తెలుసుకున్న మైనంపల్లి సోషల్ సర్విస్ ఆర్గనైజింగ్ చైర్మన్ రోహిత్‌రావు తక్షణ సాయంగా 5వేల రుపాయలను మృతుని భార్య భాగ్యకు ఎమ్ఎస్ఎస్వో ద్వారా అందించారు వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. కుటుంబసభ్యులు, గ్రామస్తులు మైనంపల్లి రోహిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, శ్యామర్తి రామస్వామి, సిద్దిరాములు, మహేష్, రవి, శ్రీనివాస్, సత్తయ్య, అంజయ్య, ముత్తయ్య, అవంతి మహేష్, యేసు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టాపూర్‌లో మెగా వైద్య శిబిరం

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జులై 4, ప్రభాతవార్త :** అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో సర్పంచ్ పోతనక రాజయ్య ఆధ్వర్యం మంగళవారం హైదరాబాద్ నారాయణ మల్లారెడ్డి వైద్య కళాశాల యాజమన్యం ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ రాజయ్య వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని అందుకుగాను వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామస్తులు ఉచిత వైద్య శిబిరానికి తరలివచ్చి పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు యాదగిరి, లింగం, గ్రామ పెద్దలు, మెడికల్ కళాశాల యాజమన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

**మిరుదొడ్డి, జూలై 4, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతేగ్రామంలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ అధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేసిన మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వైద్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు సుల్తానా, జ్యోత్స్న, సిబ్బంది మౌనిక, మంజుల,కిరణ్, ఓబుల్‌రెడ్డితో పాటు పంచాయతీ కార్యదర్శి మమత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో అడ్మిషన్లకు నేడు,రేపు క్రీడా పోటీలు

**హుస్నాబాద్, జూలై 4, ప్రభాతవార్త :** క్రీడా పాఠశాలల్లో 4,5వ తరగతి ప్రవేశాలకు నేడు, రేపు(బుధ, గురువారాల్లో) హుస్నాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దేశిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులను తల్లిదండ్రులు వారి జనన ధృవీకరణ పత్రాలతో పోటీలకు తీసుకురావాల్సిందిగా సూచించారు. పూర్తి వివరాలకు 9440339486, 9848369883 నంబర్లకు సంప్రదించాలన్నారు. అడ్మిషన్లకు నిర్వహించే పోటీలు నేడు(బుధవారం) 10 గంటలకు ప్రారంభమౌతాయన్నారు.

## గోశాలలో కూరగాయాల పంపిణీ

**కొండపాక, జూలై 4, ప్రభాతవార్త :** ఆషాడ మాసం పురస్కరించుకొని మంగళవారం కుకునూరుపల్లి ఆర్యవైశ్య మహిళా, పురుషుల విభాగం, కొండపాక మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కొండపాక శివారులోని అనంద నిలయంలోని గోశాలలో ఆవులకు 50 కిలోల కూరగాయలు, వృద్దులకు పండు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు స్రవంతి, కోశాధికారి రమ్య, కార్యవర్గ సభ్యులు, అర్యవైశ్య సంఘం కుకునూరుపల్లి అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్, కొమురవెల్లి సంతోష్, ఉప్పల రాజు, నంగునూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**మిరుదొడ్డి, జూలై 4, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సిద్దిపేట భరోసా సంస్థ అధికారి హరిత మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలపై జరిగే లైంగిక దాడులు, ఫోక్సో చట్టం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరిత మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే ఎవరైనా నైతికంగా ప్రవర్తించిన ఎడలతమను నేరుగా సంప్రదించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి భద్రత కల్పిస్తామన్నారు. సిద్దిపేట భరోసా కేంద్రం పరిధిలో 15 నుంచి 20 యేండ్లలోపు పిల్లలు అనైతిక చర్యలకు పాల్పడుతున్నట్లు అనేక కేసులు నమోదు అవుతున్నాయన్నారు. అలాంటి అనైతిక చర్యలకు పాల్పడొద్దన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపక సిబ్బంది, ఎఎస్ఐ మధు, భరోసా టీం సభ్యులు రేణుక, భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య, అల్లూరి సీతారామరాజులకు ఘన నివాళులు


దొడ్డి కొమరయ్య, అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ తదితరులు

**మెదక్, జులై 4, ప్రభాతవార్త:** రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని, అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మురళీ యాదవ్, కమిషనర్ వెంకట్‌గోపాల్ ఆధ్వర్యంలో చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, కౌన్సిలర్లు బుచ్చేష్‌యాదవ్, ఎరుకలి యాదగిరి, పంబళ్ళ లలిత బిక్షపతి, లక్ష్మినాగేష్, సరిత ఆంజనేయులు, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, సిబ్బంది సల్ల మురళీ, విష్ణు పాల్గొన్నారు.

## 7వ తేదీ వరకు రైతుబంధుకు దరఖాస్తులకు గడువు పొడిగింపు

**అల్లాదుర్గం, జూలై4 ప్రభాతవార్త:** నూతనంగా పట్టాదార్ పాస్‌పుస్తకాలు వచ్చిన రైతులు ఈ నెల 7వ తేదీ వరకు రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల విస్తరణ అధికారి మహేష్ తెలిపారు. రైతుబంధు పథకంలో భాగంగా ఈ వానాకాలం సీజన్‌లో 2023-24కు సంబంధించి గత నెల 16వ తేదీ వరకు వచ్చిన నూతన పట్టాదారుల సంఖ్య 1031 అని. ఇప్పటి వరకు రైతుబంధుకుచేసుకున్న రైతులసంఖ్య 974 అని, ఇంకా 157 మంది రైతుబంధుకు దరఖాస్తుచేసుకోలేదని, ఆ రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఈ గడువును ఈ నెల 7వ తేదీ వరకు పొడగించిందన్నారు. మిగిలిన రైతులు కూడా రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తులను వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని, రైతుబంధు ఫారంతో పాటు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లను జత చేయాలని సూచించారు.

## రెవెన్యూ డివిజన్ కోసం జెఎసి ఆధ్వర్యంలో బిక్షాటన

**రామాయంపేట, జూలై 4, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 100వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జెఏసీ నాయకులు వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ నిరసన కార్యక్రమం చేపట్టి 100 రోజులు గడుస్తున్నప్పటికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేనందున బిక్షాటనచేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రామాయంపేట పట్టణ పురవీధుల గుండా వ్యాపార, వాణిజ్య సంస్థలలో జెఏసీ నాయకులు అందరూ వెళ్లి బిక్షాటన చేపట్టారు. ఇప్పటికైన స్థానిక నాయకులు, ఎమ్మెల్యే చోరవ తిసుకోని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలో మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టరెట్ ప్రారంభోత్సవానికి వస్తున్న సిఎం కేసిఆర్ సభను రామాయంపేట నుడి వేలాది మందిగా తరలివచ్చి వారి సభలో రామాయంపేట రెవెన్యూ డివిజన్ గురించి నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, అశ్విని, శ్రీనివాస్, శేఖర్, రమేష్, వినయ్, నరేష్, బాబు, కౌన్సిలర్‌లు అనిల్, యాదగిరి, జెఏసి నాయకులు పాల్గొన్నారు.


బిక్షాటన చేస్తున్న జేఏసి నాయకులు

## అప్పుల బాధతో వ్యక్తి అత్మహత్య

**చిన్నకోడూరు, జూలై 4, ప్రభాతవార్త :** అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి అత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మైలారం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొత్త బాలరాజు(43) ఇంట్లో పురుగుల మందు తాగి అత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు,కుటుంబీకులు హుటా హుటిన సిద్దిపేట జిల్లా అసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



దొడ్డి కొమరయ్యకు నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

## దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులు

**సదాశివపేట, జులై 4, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో మంగళవారం సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి రామచంద్రాపురం కారొరేటర్ పుష్పనగేష్‌యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, నాయకులు వెంకటపురం నాగేష్, రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు అక్షయ పాత్ర మధ్యాహ్న భోజనం



మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు వడ్డిస్తున్న సర్పంచ్ శివజ్యోతి

**మునిపల్లి, జులై 4, ప్రభాతవార్త:** మండలంలోని మల్లారెడ్డిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా అందించే కార్యక్రమాన్ని సర్పంచ్ శివజ్యోతి మంగళవారం ప్రారంభించారు. పాఠశాలలో ఇప్పటివరకు భోజనం వండే నిర్వాహకులు లేక మధ్యాహ్న భోజనం అందించ లేకపోయారు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ శివజ్యోతి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి వీరేశం, అంగన్‌వాడి కార్యకర్త శివలీల తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి సర్పంచ్‌గా మచ్కూరి సుగుణ నియామకం



ఇన్‌చార్జి సర్పంచ్‌ను సన్మానిస్తున్న వార్డు సభ్యులు, కార్యదర్శి

**కంగ్టి, జులై 4, ప్రభాతవార్త:** హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్ కంగ్టి గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన కాడే నర్సమ్మను పదవి నుంచి తొలగించి ఇన్‌చార్జి సర్పంచ్‌గా మచ్కూరి సుగుణ గంగాధర్‌ను నియమించారు. ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన మచ్కూరి సుగుణను పంచాయతీ కార్యదర్శి సుభాష్, వార్డు సభ్యులు పూలమాలలు, శాలువాతో సత్కరించి అభినందించారు.

## కోహీర్‌లో ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి



సికింద్రాబాద్ రైల్వే నిలయంలో 168వ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న డ్రక్ సభ్యులు షేఖ్ ఫరీద్

**సంగారెడ్డి, జులై 4, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణ శివారులోని రైల్వే గేటు ఎల్‌సి నంబర్ 24 వద్ద ఓవర్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని రైల్వే డ్రక్ సభ్యులు షేఖ్ ఫరీద్ సూచించారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో 168వ సర్వ సభ్య సమావేశంలో డ్రక్ చైర్మన్, డిఆర్‌ఎం సికింద్రాబాద్ డివిజన్ అభయ్‌కుమార్ గుప్తా అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో డ్రక్ సభ్యులు షేఖ్ ఫరీద్ మాట్లాడుతూ కోహీర్‌లోని రైల్వే గేటు వద్ద ప్రయాణీకలు, వాహన చోదకులు అవస్థలు పడాల్సి వస్తోందని, అందుకు ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని సూచించగా స్పందించిన రైల్వే అధికారులు త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని అధికారులు సానుకూలంగా స్పందించినట్లు షేఖ్ ఫరీద్ వివరించారు. బీదర్-హైద్రాబాద్ ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్ సమయ పాలన పాటించడం లేదని, ఫలితంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు అసౌకర్యానికి గురవుతున్నారని విచారం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. కోహీర్ రైల్వే స్టేషన్‌కు నూతన భవనాన్ని మంజురు చేయాలని వినతి చేయగా నూతన భవనం ఇది వరకే మంజూరు చేశామని, త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభిస్తామని అధికారులు హామి చేసినట్లు తెలిపారు. జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ వనతి మేరకు జహీరాబాద్ రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకంలో తీసుకున్నట్లు, త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు వివరించారు. పట్టణంలోని జాతీయ రహదారిపై రైల్వే గేటు వద్ద కొన సాగుతున్న ఓవర్ బ్రిడ్జి పనుల నిర్మాణం వేగవంతం చేయాలని సూచించామన్నారు. రైల్వేస్టేషన్‌లో డిజిటల్ కోచ్ ఇండికేటర్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు షేఖ్ ఫరీద్ పేర్కొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి

### -రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే సూచనలు

**సంగారెడ్డి, జులై 4, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సూచించారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పంచాయితీరాజ్, మున్సిపల్, రెవిన్యూ అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా సిసి రోడ్లు, డ్రైనేజిలు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ వెంకరెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

# తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య

### వర్ధంతి సభలో రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటి జులై 4,ప్రభాతవారత్త:** తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య అని రాష్ట్ర చేనేత అబివృద్ధిసంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డిలోని దొడ్డి కొమరయ్య విగ్రహనికి జిల్లా ఎస్పీ రవమణకుమర్, ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి,ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో రైతులపై జరుగుతున్న ఆకృత్యాలను నిర్బయంగా ఎదిరించి సాయుధ పోరాటం చేసిన ధీరుడని అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిఖ్యం, బిసి సంక్షేమ అధికారి జగదీష్, ఆర్‌డి రవీందర్‌రెడ్డి, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్ పుష్పనాగేష్, సంఘం నాయకులు పాల్గోన్నారు.

**హత్నూర మండలంలో...**

**హత్నూర జులై 4, ప్రభాతవార్త:** హత్నూర మండలం కురుమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దొడ్డి కొమరయ్య వర్ధంతిని నిర్వహించారు. మండలంలోని దౌల్తాబాద్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండలంలోని వివిధ గ్రామలకు చెందిన కురమ సంఘం నాయకులతోపాటు బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సికింద్లాపూర్ సర్పంచ్ మానిక్‌రెడ్డి, కురుమ సంఘం నాయకులు గౌడిచర్ల శ్రీశైలం,నగేష్, టి.శ్రీశైలం కె.పాండు, శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గోన్నారు.





కొమరయ్య వర్దంతిలో పాల్గొన్న నాయకులు

**కంగ్టిలో...**

**కంగ్టి, జులై 4, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 77వ వర్ధంతిని పురస్కరించుకుని కంగ్టిలో వేడుకలను జరుపుకున్నారు. గ్రామంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలను, సేవలను ఈ సందర్బంగా వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో కుర్తే చందర్‌రెడ్డి, చెన్న బసప్ప, వెంకట్‌రావు దేశాయి, రాథోడ్ వెంకట్, చింకోడే మారుతి, లొండే పండరి, బురే సంగప్ప, చిమల్పడ్ నర్సప్ప, అసూర్తర్ నర్సప్ప, కాలే రాంగొండ, బొంబాయి బాబుగొండ, గోటే నాగప్ప, బురే తుకారం, అస్తూర్ రాజప్ప, మచందర్, శివాజీ, జీతూ కాలే పవన్, విశ్వనాథ్, కాలే రాజు తదితరులు పాల్గొన్నారు.



కంగ్టిలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



హత్నూరలో దొడ్డి కొముర్య వర్ధంతిలో పాల్గోన్న నాయకులు

## పేదలకు సరైన వైద్యం అందడంలేదు



డిసిహెచ్ చంద్రశేఖర్‌కు విన్నవిస్తున్న టిపిసిసి నాయకులు ఆంజనేయులుగౌడ్

**మెదక్, జులై 4, ప్రభాతవార్త:** నర్సాపూర్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో సేదలకు సరైన వైద్యం అందడంలేదని టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు మంగళవారం డిసిహెచ్ చంద్రశేఖర్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్బంగా టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్‌లో పేరుకే 100 పడకల ఆసుపత్రి అని ఇందులో డాక్టర్లు, లేక పోవడంతో రోగులకు సరైన వైద్యం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆసుపత్రిలో కనీస సదుపాయాలు కరువు కాగా రోగులకిచ్చె ఆహారం సక్రమంగా లేవన్నారు. ఈ మేరకు పుడ్ కాంట్రాక్టర్‌ను వెంటనే తొలిగించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రమాదాలకు గురైన వారిని చూడటానికి డాక్టర్లు అందుబాటులో లేక అనేక మంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు.ఆసుపత్రిలో సరియైన సదుపాయాలు, మందులు, డాక్టర్లు లేకపోగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నాతాధికారులు స్పందించి ఈ ఆసుపత్రిలో తగినంత మంది డాక్టర్లను, సిబ్బందిని నియమించి పేదలకు నాణ్యమైన వైద్యం అందించేలా చూడాలని టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈసందర్బంగా డిసిహెచ్ చంద్రశేఖర్ మాఇట్లాడుతూఈ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బందిని త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. అదేవిదంగా రోగులకిచ్చె ఆహారం విషయంలో నాసికరం అనిపించినట్లైతే తమకు నివేదికను తయారు చేసి పంపాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గురుకృప కు ఆదేశాలిచ్చారు. ఈ ఆలసుపత్రిలో రోగులకు ఎటువంటి సమస్యలను రానివ్వమని నాణ్యమైన వైద్యం అందిస్తామని ఆయన ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆనేయులుగౌడ్, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్,మాజీ జడ్‌పిటిసీ శ్రీనివాస్‌గుప్త, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేషం, ఎంపిటిసీ అశోక్ లతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీశైలంయాదవ్, రాధాకృష్ణాగౌడ్,కాంగ్రెస్ ప్రసిడెంట్ ఉదయ్‌కుమార్, ఓబిసి సెల్ అధ్యక్షులు అశోక్‌గౌడ్,మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుసందీప్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్‌గౌడ్,నాయకులు రశీద్, మల్లేష్‌యాదవ్, మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి క్విజ్‌పోటీలకు విద్యార్థుల ఎంపిక

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థు లకు ఆర్థిక అక్షరాస్యతపై అఖిల జాతీయ క్విజ్ పోటీలను నిర్వ హించడం జరిగిందని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 150 ప్రభుత్వ పాఠశాలల నుండి 300 నామినేషన్లు అందినవని,జూన్17 నుండి మండల స్థాయిలో విద్యార్థులతో క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.13 పాఠశాలల నుండి 26 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినారని మంగళవారం వికారాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు) యందు జిల్లాస్థాయి పోటీ లు నిర్వహించి ఇద్దరు విద్యార్థులను రాష్ట్రాస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో స్టేట్ మోడల్ స్కూ ల్,పూడూర్ విద్యార్థులైన ఎన్.ప్రవీణన కుమార్,సాదియా ఇస్మాయిల్ ఈనెల 10వ తేదిన జరుగు రాష్ట్ర స్థాయి ఆర్థిక అక్షరాస్య తపై నిర్వహించే క్విజ్ పోటీలలో పాల్గొనున్నట్లు తతెలిపారు. జిల్లాలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆర్బిఐ ప్రతినిధి సర్టిఫికెట్లు అందించడం జరిగిందని నగదు బ హుమతులు కూడా అందజేయడం జరుగుతుందని రాంబాబు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆర్బిఐ ప్రతినిధులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్, బ్యాంక్ టార్గెట్‌లు నవంబర్‌లోగా పూర్తి చేయాలి

### స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ సునీల్‌గాంధీ



మాట్లాడుతున్న స్టేట్ బ్యాంక్ అప్ ఇండియా చీఫ్ మేనేజర్ సునీల్‌గాంధీ

**మెదక్, జులై 4.ప్రభాతవార్త:** ఈ సంవత్సరం సెర్ప్ టార్గెట్, బ్యాంక్ టార్గెట్ లు నవంబర్ లోగా పూర్తి చేయాలని నర్సాపూర్ స్టేట్ బ్యాంక్ అప్ ఇండియా చీప్ మేనేజర్ సునిల్‌గాంధీ సూచించారు. మంగళవారం నర్సాపూర్‌లోని మండల సమాఖ్య కార్యాలయంలోస్టేట్ బ్యాంక్ అప్ ఇండియా నర్సాపూర్ బ్రాంచి పరిధిలోని గ్రామ సంఘాల సిఏలు, సిసి లుతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి స్టేట్ బ్యాంక్ అప్ ఇండియాచీప్ మేనేజర్ సునిల్‌గాంధీ హాజరై మాట్లాడుతూ మండలంలోని సంఘాల్లోల్లో ఉన్న ప్రతి మహిళకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమానికి కావాల్సిన నిధులను బ్యాంక్ రుణాల ద్వార అందించడానికి ముందుంటామని చెప్పారు.ఇచ్చిన రుణాలను సక్రమంగా చెల్లించే వదంగా సిఏల పాత్ర ఎంతో కీలకమైనదని తెలిపారు.ప్రతి సంఘం యొక్క ఆర్థిక క్రమశిక్షణ పై సిఏలు అవగాహన కలిగిఉండి వారికి సక్రమమైన సూచనలు ఇవ్వాలని అన్నారు. ఈ సందర్బంగా గత ఆర్థిక సంవత్సరంలో 100 శాతం సాధించడానికి మెరుగైన ఫలితాలు పొందిన కొంద మంది సిఏ లను, సిసి లను, ఏపిఎంను స్టేట్ బ్యాంక్ అప్ ఇండియా చీప్ మేనేజర్ సునిల్‌గాంధీ చేతుల మీదుగా సత్కరించారు. ఈకార్యక్రమంలోస్టేట్ బ్యాంక్ అప్ ఇండియా చీప్ మేనేజర్ సునిల్‌గాంధీ తో పాటు పీల్డ్ ఆఫిసర్ రాజేశ్,ఏపిఎం మార్గం గౌరిశంకర్, సిసిలు దేవిసింగ్, ఆంజనేయులు, ప్రవీణ, బాగ్య, సిఏ లు పూజా , మాధవి, కవిత, శైలజ, లక్ష్మి, నరేశ్, మంగ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో గాయపడిన గొర్రెల పరిశీలన

### -జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్

**ధారుర్ జులై4,ప్రభాతవార్త :** ధారుర్ మండల పరిధిలోని ధారుర్ స్టేషన్‌లో ఇటీవల హుబ్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొన్ని గాయపడ్డ గొర్రెలను జిల్లా పశువైద్యాధి కారి డాక్టర్ అనిల్ కుమార్ మంగళవారం పరిశీలించారు.గొర్రెల యజమాని కురువ కిష్టయ్య ఇంటికి వెళ్లి వివరాలను సేకరించా రు.అనంతరం గ్రామపంచాయతీ తీర్మానం తీసుకున్నారు.గొర్రెల యజమాని కురువ కిష్టయ్య,తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరా రు.కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్రాంరెడ్డి,మండల పశు వైద్యాధి కారి డాక్టర్ హరిప్రియ (ఇంచార్జ్) బాబురావు,అనంతి పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన అధికారి

**చౌడపూర్ జులై4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను మం గళవారం డిటిడబ్ల్యుఓ కోటాజి సందర్శించారు.సోమవారం విద్యార్థులు చేపట్టిన ధర్నాకు స్పందించి అధికారి పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలలోని వంటగది,కూరగాయలు,బియ్యాన్ని పరిశీలించారు. భోజ నాల నాణ్యత గురించి విద్యార్థుల ద్వారా వివరాలు సేకరించా రు.విద్యార్థుల సమస్యలపై సమావేశం నిర్వహించి వార్డెన్ బాల చంద్ర పనితీరు,భోజనంలో నాణ్యత ఉపాధ్యాయ సమస్యలపై వివరాలు సేకరించిపై అధికారులకు నివేదిక అందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు.

## డిప్యూటీ కలెక్టర్‌ను కలిసిన మండల నాయకులు

**బొంరాస్‌పేట్,జులై4,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా డిప్యూటి కలెక్టర్ లింగ్యానాయక్‌ను మంగళవా రం బొంరాస్‌పేట్ మండల నాయకులు సేవాలాల్ సంఘం అధ్యక్షులు దేశ్యానాయక్,గిరిజన నాయకులు మర్యాదపూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ గిరిజన తాండలలో ఉన్న రోడ్లు తదితర సమస్యల గురించి మాట్లాడటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సేవా లాల్ సంఘం నాయకులు చందులాల్, నరసింహనాయక్, వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# 10న బిఆర్‌ఎస్‌లోకి ఢిల్లీ వసంత్

**సంగారెడ్డి జులై 4, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తారీఖున సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ బిఆర్‌ఎస్ పార్టీలో చేరనున్నారు. 10న జహీరాబాద్ పట్టణంలో జరిగే సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకుని ఢిల్లీ వసంత్ కారెక్కనున్నారు. జహీరాబాద్ మండలం బూచినెల్లి గ్రామానికి చెందిన దమస్తపురం వసంత్ 10వ తరగతి వరకు జహీరాబాద్‌లో, ఇంటర్ మీడియట్ హైద్రాబాద్, ఉస్మానియా యూనివర్సిటీలో బిఈ సివిల్ ఇంజనీరింగ్‌లో పట్టాను అందుకున్నారు. మహారాష్ట్ర ఎంఐటి యూనివర్సిటీ నుంచి పిజి విద్యను ఆర్జించారు. 20 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ యువతను, విద్యావంతులను ఏకం చేసి తెలంగాణ కొరకు ఎన్నో ఉద్యమాలు చేశారు. ఢిల్లీలో తెలంగాణ కొరకు చేసిన నిరాహార దీక్ష అందరిని ఆకర్షించి ఢిల్లీ వసంత్‌గా ప్రాచుర్యం పొందాడు. 2007లో చెరుకు రైతుల సమస్యల సాధన కొరకు జహీరాబాద్ నుంచి ఢిల్లీ వరకు పాదయాత్ర నిర్వహించారు. జహీరాబాద్ శాసన సభ స్థానం ఎస్సీకి రిజర్వ్ కావడంతో 2009లో రాజకీయ అరగ్రేటం చేసి ప్రజారాజ్యం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి 18వేల ఓట్లు అందుకున్నాడు. అప్పటి నుంచి రాజకీయాల్లో ఉంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ వస్తున్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, ఎమ్మెల్సీ కవిత, తదితర రాష్ట్ర నాయకులతో సత్ సంబంధాలు ఏర్పాటు చేసుకుని 2023లో శాసన సభ ఎన్నికల్లొ బిఆర్‌ఎస్ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు గత మూడు సంవత్సరాలుగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సిఎం కేసిఆర్ మహారాష్ట్ర పండర్‌పూర్ పర్యటనలో ఢిల్లీ వసంత్‌కు పార్టీలో చేర్చుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సందర్బంగా స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావును మంగళవారం ఢిల్లీ వసంత్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ నెల 10న బిఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకునే కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చేలా తగు ఏర్పాట్లను ఈ పాటికే షురే చేశారు.





ఎమ్మెల్యే మాణిక్‌రావును కలుసుకున్న సమాజిక ఉద్యమ కారుడు ఢిల్లీ వసంత్



అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## కానుకుంటలో అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు

**సంగారెడ్డి, జులై 4, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం సందర్భంగా కానుకుంట గ్రామ యువకులు ఘనంగా నిర్వహించారు. తెల్లదొరల గుండెల్లో నిద్రపోయిన అల్లూరి దేశం కోసం తిరుబాటు చేసి తన ప్రాణాలనే లెక్క చేయ్యకుండా తెల్ల వారిని తరిమి స్వసంత్ర ఉద్యమంలో ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు అని స్మరించుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కానుకుంట గ్రామ ఉపసర్పంచ్ పలుగు గోవర్ధన్ రెడ్డి, యువజన సంఘాల అధ్యక్షులు సొమ్మొల్ల యాదగిరి, ఉపాధ్యక్షులు జంగాల అనిల్‌రెడ్డి, పుర్ర నాగేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అంజాత్‌ఖాన్, దాదారం నరసింహ, తలారి నాగరాజు, సోమిరెడ్డి, యాదయ్య, వెంకట్‌రెడ్డి, బిక్షపతి, నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**ఝరాసంగం, జులై 4, ప్రభాతవార్త:** మండలంలోని బిడేకన్నె గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ కార్యకర్త కొత్తకాపు అంజిరెడ్డి ఇటీవల మృతి చెందడంతో పార్టీతరపున ఇన్సూరెన్స్ చెక్కును మంగళవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మంగళవారం నామిని కొత్తకాపు సంగమ్మకు అందచేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాచయ్యస్వామి, మాజీ మండల అధ్యక్షులు విజేందర్‌రెడ్డి, ఝరాసంగం పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎజాజ్ బాబా, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, నాయకులు దత్తు, సాయిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాల కిట్‌ల పంపిణీ

**కంగ్టి, జులై 4, ప్రభాతవార్త:** జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా మండల పరిధిలోని రాంతీర్థ్ క్లస్టర్‌లో మంగళవారం రైతులకు విత్తనాలను పంపిణి చేశారు. రైతులకు మినుములు (జిబిజి-1), కందులు (పిఆర్‌జి-176) రకాల విత్తనాలను అందచేశారు. ఈ సందర్భంగా ఏఈఓ వెంకటేశం మాట్లాడుతూ రైతులు వెంటనే విత్తనాలను నాటుకోవద్దని, త్వరలో వర్షాలు సమృద్ధిగా కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించినందున వర్షాలు కురిసాక విత్తనాలు నాటుకోవాలని సూచించారు.

## విద్యార్థిని పరామర్శించిన సిద్దు రావణ్

**ఝరాసంగం, జులై 4, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాల ప్రహరీగోడపై నుంచి పడి గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న ఝరాసంగం మండలానికి చెందిన జస్వంత్‌ను బిఎస్పి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి సిద్దు రావణ్ మంగళవారం పరామర్శించారు. ఝరాసంగంలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రహరీగోడపై నుంచి కింద పడి గాయపడిన జస్వంత్ సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పాఠశాలలోని ప్రహరీగోడ వర్షానికి తడిసినా ఉపాధ్యాయులు గుర్తించక పోవడం పట్ల సిద్దు రావణ్ అసహనం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పక్కాభవనాలు నిర్మించాలని, మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు కేటాయించిన డబ్బులను వెంటనే విడుదల చేయాలని సిద్దు రావణ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు బాబురావు, అరుణ్, యాదగిరి, జైపాల్, నర్సింలు ఉన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ



ఉమ్మడి మెదక్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం కమిటీ అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జులై 4, ప్రభాతవార్త:** ఉమ్మడి మెదక్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో గున్నాల నర్సింలు ప్రత్యర్థ అభ్యర్థిపై 169 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు పేర్కొన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి ఉప సభాపతి ఆదేశాల మేరకు తను బలపర్చిన గున్నాల నర్సింలు అధ్యక్షులుగా ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. నర్సింలు గెలుపుకు కృషి ప్రతి మత్స్యకారుడికి పులిమామిడి రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన నర్సింలు, డైరెక్టర్‌లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మత్స్యకార సంఘాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధ్యక్షులు నర్సింలు, డైరెక్టర్లు హామి చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మండుల వరలక్ష్మి, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గుండు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, జహీరాబాద్ ముదిరాజ్ సంఘం నాయకులు సత్యం ముదిరాజ్, నియోజకర్గ ఇంచార్జి పిట్టల రమేష్ ముదిరాజ్, ఆలయ మండలాల కన్వీనర్లు యాదగిరి, అశోక్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద సేవా సమితి ఏర్పాటు

**న్యాల్‌కల్, జులై 4, ప్రభాతవార్త:** మండలంలోని హుమ్నాపూర్‌లో మంగళవారం గ్రామ స్వామి వివేకానంద సేవా సమితి కమిటిని నియమించినట్లు స్వామి వివేకానంద సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఆనందీశ్వర్ పేర్కొన్నారు. కమిటి బాధ్యులుగా లవన్ పాటిల్, సంగప్ప పాటిల్, కిరణ్ కొండ, అనిల్ పాటిల్, శరణప్ప యాదవ్, మహేష్ యాదవ్, శ్రీకాంత్, చీకుర్తి సంతోష్, శివరుద్ర పాటిల్, బస్వరాజ్, వినోద్‌లను నియమించినట్లు వివరించారు.

## పేదలకు అండగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**సంగారెడ్డి, జులై 4, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో బోయిని మల్లమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక బిఆర్‌ఎస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ స్పందించి తన సోదరుడు బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మధుసూదన్‌రెడ్డి, స్థానిక నాయకుల ద్వారా ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, బిఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శివకుమార్, బోయిని వెంకటేష్, అర్జున్, బిక్షపతి, శేఖర్, కృష్ణ, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిన్నారం దర్గా ఉర్సు ఉత్సవానికి ఎంపిపి ఆర్థిక సాయం

**పటాన్‌చెరువు, జులై 4, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించే దర్గా ఉర్సు ఉత్సవాల కార్యక్రమానికి జిన్నారం ఎంపిపి రవీందర్‌గౌడ్ తనవంతు సహాయంగా మైనారిటీ పెద్దలకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్, ఎండి షఫీ, ఫల్నాటి భాస్కర్, విష్ణుమూర్తి, వడ్ల నరేష్ అనంతగిరి యాదవ్, యనగండ్ల నరేందర్, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**దోమ, జులై 4 ప్రభాతవార్త :** చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన అయినాపూర్ గ్రామచెరువులో మంగళవారం జరిగింది.ఎస్ఐ విశ్వజన్ కథనం ప్రకారం మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ పంచాయతీ చెంచు కాలనీకి చెందిన సుక్కయ్య(40) సోమవారం రాత్రి తాగిన మైకంలో తన బార్య వెంకటమ్మతో తెలిపి చెరువులో చేపలు పట్టుకు వస్తానని చెప్పాడు. దింతో తన బార్య వెంకటమ్మ,తన అన్న మదాన్ సాయిలు చేపలకు ఈ రాత్రి వద్దని,ఉన్నకాడికి సరిపెట్టుకొందామని తెలిపినారు.అయినా వారి మాట వినకుండా చేపలు పట్టేందుకు వెళ్ళినాడు.మంగళవారం నాడు తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టు పక్కల వెతికినారు.చెంచు కాలనీకి దగ్గరలో ఉన్న అయినాపూర్ చెరువు గడ్డపై చెప్పులు,బట్టలు కనిపించ డంతో చెరువులోకి దిగి మధ్యాహ్నం వరకు వెతకగా మృత దేహం లభ్యమైంది.ఈ విషయంపై మృతుని అన్న సాయిలు పోలీసులకు పిర్యా దు చేశాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విశ్వజన్ తెలిపారు.